

**డా॥ సంతేశివర లింగణ్ణయ్య భైరప్ప (ఎస్.ఎల్. భైరప్ప)** 1934 జులై 26న జన్మించారు. సంస్కృతాంగ్ల కన్నడ భాషల్లో పండితుడైన ఈ సుప్రసిద్ధ కన్నడ నవలా రచయిత సృజనాత్మక సాహిత్యంలోనూ, చరిత్రలోనూ, సాహిత్య విమర్శలోనూ బహురచనలు చేసారు. రీజినల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఆచార్యులుగా పనిచేసారు.

భారతీయ, పాశ్చాత్య తత్త్వ శాస్త్రాలను గాఢంగా అధ్యయనం చేసిన భైరప్పగారి రచనలు విశ్వవ్యాప్త ప్రచారం పొందాయి. ఆయన నవలలు వివిధ భాషలలోకి అనువదితమయ్యాయి. ఆయన తొలి నవల భీమకాయ. వంశవృక్ష, తబ్బలియు నీనాదె మగనె, మతదాన, నాయి-నేరళు అన్న భైరప్పగారి నాలుగు నవలలూ చలనచిత్ర రూపం ధరించాయి. వంశవృక్ష నవలకు 1966లో కన్నడ సాహిత్య అకాడమీ పురస్కారం, దాటు నవలకు 1975లో కన్నడ, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు లభించాయి. భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. మహాభారతాన్ని సామాజిక కోణంలో వ్యాఖ్యానిస్తూ ఆయన రచించిన పర్వ విమర్శకుల, పాఠకుల మన్ననలను పొందింది.

ఎస్.ఎల్. భైరప్పగారు పాతికకు పైగా నవలలు, సాహిత్య విమర్శ గ్రంథాలు, భిత్తి అనే పేరిట ఆత్మకథను రచించారు. ఆయన రచనలు బహుముద్రణలు పొందాయి. ఆయన తన రచనల ద్వారా అనేక సంచలనాలకు కేంద్ర బిందువు అయ్యారు.

---

మన పూర్వీకులు చేసిన పనుల్లో ఏయే వాటిని తిరస్కరించాలి, ఏయే వాటి వల్ల స్ఫూర్తి పొంది ముందుకు నడవాలి అన్న విచక్షణాజ్ఞానం లేకపోతే మనం ప్రగతి సాధించలేం. చరిత్ర నుంచి నేర్చుకోవాల్సిన మంచి పాఠాలున్నట్లే, నేర్చుకోకూడని చెడ్డపాఠాలు కూడా వుంటాయన్న సత్యం తెలుసుకోకపోతే బెడిసికొడుతుంది. ఇది ప్రతి మతం, జాతి, వర్గం వాళ్లకూ అన్వయిస్తుంది.

రూ. 200/-

EBR023

ఎమెస్కో బుక్స్

ISBN 978-93-86763-71-6

ఎస్.ఎల్. భైరప్ప

ఆవరణ

ఎమెస్కో

